హైదరాబాద్ వార్త

క్రీడల్లో రాణిస్తున్నవారికి నగదు పురస్కారాలు

మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్

చిక్కడపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తోందని రాష్ట్ర క్రీడలు, యువజనసర్వీసులు, ఎక్సైజ్ శాఖమంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ కీర్తిపతాకాలను ప్రపంచ వ్యాప్తంగా చాటిచెబుతున్న క్రీడాకారులకు ప్రభుత్వం ఎప్పటికి అండగా ఉంటుందన్నారు. శనివారం తెలంగాణ మాస్టర్స్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిక్కడపల్లి పి అండ్ టి కాలనీ బీఎస్ఎన్ఎల్ కమ్యూనిటీ హాల్‌లో ప్రథమ తెలంగాణ మాస్టర్స్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి ప్రసంగించారు. క్రీడల్లో విజేతలే హీరోలని, ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. క్రీడల్లో రాణిస్తున్నవారికి నగదు పురస్కారాలు, ప్రోత్సాహక బహుమతులు, అవార్డులు కూడా ఇస్తున్నామని, అయితే మీడియా కూడా క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం ఇస్తే వారు ఇంకా ఎంతో గొప్పగా రాణించే అవకాశం ఉంటుందన్నారు. ఇటువంటి క్రమంలో క్రీడాకారులు, గ్రామీణ ప్రాంతాలవారు కూడా క్రీడల్లో రాణించాలని, క్రీడల్లో ఉద్యోగాల్లో కూడా రిజర్వేషన్ కల్పించడం వంటి కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రతిశాఖలో దాదాపు 126 సంఘాలు పెట్టి రాష్ట్ర సాధనలో ఎంతో పాటుపడ్డారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయగౌడ్, బీసీ కమిషన్ సభ్యుడు జి.కిషోర్‌గౌడ్, రాచకొండ పోలీసు కమిషనర్ కార్యాలయం అధికారి ప్రదీప్‌కుమార్, గొర్రెలు, మేకల పెంపకందారుల కార్పొరేషన్ చైర్మన్ దూది మెట్ల బాల్‌రాజ్‌యాదవ్, తెలంగాణ మాస్టర్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ చైర్మన్ ప్రదీప్‌కుమార్, అధ్యక్షుడు పివిఆర్.నాయుడు, శృతి, నారాయణ, నాగరాజు, రాజేంద్ర, చైతన్య, రామ్‌కుమార్ పాల్గొన్నారు.

@33 కేసులు

దొంగతనం కేసులో కరుడుగట్టిన నేరస్తుడి అరెస్టు

మూడు పదులు దాటిన నేరచరితుని కేసులు

నేరస్తుడు బంటి చంటి కుమార్ అలియాస్ డేవిడ్, నిందితుడి నుండి స్వాధీనం చేసుకున్న సొత్తు

మూసాపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటికే 33 కేసుల్లో నిందితుడిగా ఉన్న పేరు మోసిన కరుడుగట్టిన నేరస్తుడు బంటి చంటి కుమార్ అలియాస్ డేవిడ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అయిన నేరస్తుడు గత కొద్దిరోజుల క్రితం వివేకానంద నగర్‌లో ఒక ఇంట్లో జరిగిన దొంగతనం కేసులో చోరీ చేసి పారిపోయిన వ్యక్తి అని తెలిసింది. శనివారం కూకట్‌పల్లి పోలీసు స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఏసీపీ చంద్రశేఖర్ కేసు వివరాలను వెల్లడించారు. గత ఏప్రిల్ 7వ తేదీన వివేకానందనగర్‌లోని శైలజ (60) అనే గృహిణి ఇచ్చిన ఫిర్యాదులో తన భర్త ఆరోగ్యం బాగోలేక లేవలేని పరిస్థితిలో బోడుప్పల్‌లో అన్నపూర్ణ హోమ్ కేర్ సర్వీసెస్ ద్వారా మా ఇంటిలో పనిచేయడానికి వచ్చిన ఒక వ్యక్తి, నేను ఇంటి నుంచి బయటకు వెళ్లిన సమయంలో అదును చూసి ఇంటి బీరువాలో గల విలువైన బంగారు నగలు, వెండి వస్తువులు, దాదాపు రెండు లక్షల వరకు డబ్బు చోరీ చేసి పారిపోయినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న కూకట్‌పల్లి పోలీసులు కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని చోరీ జరిగిన 10 రోజుల్లోపే కేసును ఛేదించారు. భాగ్యనగర్ కాలనీలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని విచారించగా పొంతనలేని సమాధానాలు చెబుతుండడంతో అనుమానంతో అదుపులోకి తీసుకుని తమదైన స్టైల్లో ప్రశ్నించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకోవడం జరిగింది. నిందితుడి దగ్గర నుండి చోరీ అయిన బంగారు, వెండి నగలతో పాటు 70వేలు నగదు కూడా స్వాధీనం చేసుకోవడం జరిగింది. అరెస్టు అయిన వ్యక్తి కరుడుగట్టిన నేరస్తుడని ఇప్పటికే రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో పదుల సంఖ్యలో దొంగతనాలు చేసి పిడియాక్టు ద్వారా జైల్‌కు వెళ్లి వచ్చినప్పటికి బుద్ధి మార్చుకోకుండా మళ్లీ నేరాలు చేస్తున్నట్లు తెలియజేశారు. కరుడుగట్టిన దొంగను అరెస్ట్ చేసిన విషయంలో చాకచక్యంగా వ్యవహరించిన కూకట్‌పల్లి పోలీసులను ఏసీపీ చంద్రశేఖర్ అభినందించడం జరిగింది.

బాస్మతి బియ్యానికి డిమాండ్

బ్రాండ్‌నేమ్ లేకుండానే జోరుగా విక్రయాలు ■ అడ్డగోలు ధరలతో దోపిడీ చేస్తున్న వ్యాపారులు

హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : బిర్యానీకి, హైదరాబాద్‌కు విడదీయలేని అనుంబంధం ఉంది.. దీంతోపాటు బిర్యానీ తయారీకి ఉపయోగించే బాస్మతి బియ్యం అంటే కూడా హైదరాబాద్‌నే ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ముఖ్యంగా రంజాన్ సమయంలో ఈ బియ్యానికి ఎక్కువ గిరాఖీ ఉంటుంది. దీంతో వినియోగదారుల అవసరాలను ఆసరాగా చేసుకుంటున్న వ్యాపారులు అందినకాడికి దోచుకుంటున్నారు. ఎలాంటి బ్రాండ్‌నేమ్ లేకుండానే దిగుమతి చేసుకుని వాటిని ప్యాకింగ్ చేసి వారికి ఇష్టమొచ్చిన రేటు వేసి అమ్మకాలు కొనసాగిస్తున్నారు. దీంతో తాము కొనుగోలు చేసే బియ్యం బ్రాండెడ్‌ఏనా అన్న అనుమానం వినియోగదారుల్లో వ్యక్తమౌతుంది ఈ బాస్మతి బియ్యం తెలంగాణలో ఉత్పత్తి లేకపోయినా దేశంలోని వివిధ ప్రధాన నగరాలకు ఇక్కడి నుండే ఎగుమతులు జోరుగా సాగుతున్నాయి. బాస్మతి బియ్యాన్ని పంజాబ్, హర్యానా, ఢిల్లీ వంటి రాష్ట్రాలనుండి హైదరాబాద్‌కు ఇక్కడి నుండి మళ్లీ ఇతర ప్రాంతాలకు భారీ ఎత్తున రవాణా అవుతోంది. హైదరాబాద్‌లోని ప్రధాన మార్కెట్లయిన బేగంబజార్, కిషన్ గంజ్, ఉస్మాన్ గంజ్, టోకుమార్కెట్లు బాస్మతి బియ్యం అమ్మకాలకు ప్రధాన కేంద్రాలుగా ఉన్నాయి. ఈమార్కెట్‌లకు ప్రతి రోజూ టన్నుల కొద్ది బాస్మతి బియ్యం ఆయా రాష్ట్రాల నుండి రైల్వే వ్యాగన్లు, లారీల్లో తరలివస్తుంటాయి. తిరిగి ఇక్కడి నుండి రాష్ట్రంలోనే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రకు సైతం రవాణా అవుతున్నాయి. ఇక నగరంలోని స్టార్‌హోటళ్లు, ఇతర బిర్యానీ హోటళ్లన్నీ కూడా బాస్మతిని ఈమార్కెట్‌ల నుండే కొనుగోలు చేస్తుంటాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రోజుకు 30వేల క్వింటాళ్లకు పైగా బియ్యం వినియోగం అవుతుండగా అందులో బాస్మతి బియ్యం దాదాపుగా 6వేల క్వింటాళ్ల వరకూ ఉంటుందని వ్యాపారులు అంటున్నారు. అయితే రంజాన్ సమయంలో బాస్మతి వినియోగం ఎక్కువగానే ఉంటుందని తెలుపుతున్నారు. సాధారణ బియ్యం క్వింటాల్‌కు రూ.5వేల నుండి 6వేల వరకు పలుకుతుందగా.. ఖరీదైనా బాస్మతి బియ్యం 14వేల నుండి 18వేల వరకూ పలుకుతుంది. ఇతర రాష్ట్రాల నుండి రోజుకు టన్నుల కొద్దీ బియ్యం నగరానికి వస్తున్నా.. ఎంత వ్యాపారం జరుగుతుందన్నదానిపై లెక్కలు మాత్రం కనిపించవు.

బ్రాండెడ్ రైస్‌పై జీఎస్టీ 5శాతం చెల్లించాల్సి ఉంటుంది. కానీ నగరం నుండి బయటకు వెళ్లే బాస్మతి బియ్యానికి ఏవిధమైన బ్రాండ్‌నేమ్ లేకుండా సాధారణ బియ్యం లాగానే ఎగుమతి చేస్తున్నారు. తిరిగి ఆయా నగరాల్లో కొన్ని రకాల బ్రాండ్‌లపేరుతో విక్రయిస్తున్నారు. ఇలా వ్యాపారులు సిండికేట్‌గా మారి వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం రాకుండా పోతోంది. అసలు మార్కెట్ కమిటీ జాబితాల్లో చాలా మంది వ్యాపారులు లేరన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు అధికారులు వ్యాపారుల నుండి పెద్ద మొత్తంలో లంచాలు దండుకుం టుండటం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడినట్లు తెలుస్తుంది. మరికొన్ని ప్రాంతాల్లో ఎలాంటి రిజిస్ట్రేషన్లు లేకుండానే బాస్మతి అమ్మకాలు కొనసాగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగానే గండి పడుతుంది.

క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్టు

రూ. 20లక్షల నగదు, బ్యాంకుల్లో ఉన్న రూ. 1.42కోట్ల డబ్బు, 7 సెల్‌ఫోన్లు స్వాధీనం

వివరాలను వెల్లడిస్తున్న రాచకొండ సిపి డి.ఎస్ చౌహాన్

నేరెడ్‌మెట్ ఏప్రిల్ 15 ప్రభాత వార్త: ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్ ముఠాను శనివారం ఎల్బీనగర్ ఎస్వోటి పోలీసులు అరెస్టు చేసారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాచకొండ పోలీస్ కమిషనర్ డి.ఎస్ చౌహాన్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన ఎడుకుల జగదీష్ (43), వనస్థలిపురం ప్రాంతానికి చెందిన జక్కిరెడ్డి అశోక్ రెడ్డి (43)లు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే లక్ష్యంతో గత 10 సంవత్సరాల నుండి క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతూ సుమారు 100 కోట్ల వరకు లావాదేవీలు చేయడం జరిగిందన్నారు. ఐపిఎల్ క్రికెట్‌తో జోరుగా ఉన్న ప్రస్తుతం బెట్టింగ్ లకు పాల్పడుతున్నాడు. జక్కిరెడ్డి అశోక్ రెడ్డి మరో ఇద్దరు క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తులు సురేష్, శ్రీనివాస్ రావులను జగదీష్‌కు పరిచయం చేయించడం జరిగిందన్నారు. వొడుపు చరణ్ అనే వ్యక్తిని డబ్బులు రవాణ చేసే వ్యక్తిగా నియమించకొని డబ్బులను గుట్టు చప్పుడు కాకుండా రవాణా చేయించేవారన్నారు. ఈ నెల 14వ తేదీనా మధ్య జరిగిన మ్యాచ్‌కు సంబంధించిన డబ్బులు రవాణా చేస్తున్న సమయంలో జగదీష్‌పై అనుమానం వచ్చిన పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా నిజం తెలిపాడు. వెంటనే పోలీసులు బెట్టింగ్ నిర్వహిస్తున్న స్థావరంపై దాడి చేయగా జక్కిరెడ్డి అశోక్‌రెడ్డి, వొడుపు చరణ్‌లను అదుపులోకి తీసుకోగా పలస శ్రీనివాస్, సురేష్, విపుల మొంగ అనే ముగ్గురు వ్యక్తులు తప్పించుకుపోయారు. వారిని సైతం అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. వారి వద్ద నుండి రూ. 20లక్షల నగదు, 7 సెల్‌ఫోన్లు, కారు, ద్విచక్ర వాహనాలతో పాటు పలు యంత్రాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటి డీసిపి మురళీధర్, ఎస్వోటి ఇన్స్పెక్టర్ సుధాకర్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

దుండిగల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : ఆత్మహత్యకు పాల్పడి వైద్యశాలలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతిచెందిన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్‌లో పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుండిగల్‌కు చెందిన మామిడి గంగాధర్ కుమారుడు సంతోష్(35) ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నడుపుకుంటూ ఉపాధి పొందుతున్నాడు. నాలుగేళ్ళ క్రితం సంతోష్ కు వివాహం కాగా ఏడాది తరువాత భార్య భర్తల మధ్య తగాదా చోటు చేసుకోవడంతో నాటి నుండి వేర్వేరుగా ఉంటున్నారు. మానసికంగా కుంగిపోయిన సంతోష్ రెండు సంవత్సరాలుగా ఎర్రగడ్డలో మానసిక వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ఈనెల 11న మధ్యాహ్నం సంతోష్ ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. గమనించిన తండ్రి స్థానికుల సహాయంతో మంటలను ఆర్పి గాంధీ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి మృతిచెందాడు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

రంజాన్, ఇఫ్తార్ విందులకు ఏర్పాట్లకు సిద్ధం

మంత్రి తలసాని

రంజాన్ ఇఫ్తార్ విందు ఏర్పాట్లపై మజీద్ కమిటీ ప్రతినిధులతో మంత్రి తలసాని

అడ్డగుట్ట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం మైనార్టీకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శనివారం మారేడ్‌పల్లి లోని తలసాని నివాసంలో రంజాన్ ఏర్పాట్లు, గిఫ్ట్ ప్యాకెట్ల పంపిణీ, ఇఫ్తార్ విందు ఏర్పాట్లపై సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని మజీద్ కమిటీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇఫ్తార్ విందు ఏర్పాట్ల కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు, ఇఫ్తార్ నిర్వాహన దృష్టిలో ఉంచుకొని మజీద్‌ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నీటి సరఫరాలో అంతరాయం కలుగ కూడదని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, బిఆర్ఎస్ నాయకులు గుర్రం పవన్‌కుమార్ గౌడ్, అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్, నాగులు, జయరాజ్, బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కులమతాలకు అతీతంగా అభివృద్ధి

హోం మంత్రి మహమూద్ ఆలీ

సర్వేనెంబర్ 18లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న హోం శాఖమంత్రి మహ్మద్ ఆలీ శాసన సభ్యులు మాదవరం కృష్ణారావు

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : తెలంగాణ ప్రజల అదృష్టం కేసీఆర్ లాంటి దార్శనికుడు ముఖ్యమంత్రి దొరికారని, శాసన సభ్యులు మాదవరం కృష్ణారావు లాంటి నిత్యం ప్రజల కోసం పనిచేసే నాయకుడు ఏమ్మెల్యేగా దొరికాడని రాష్ట్ర హోం మంత్రి మహమూద్ ఆలీ అన్నారు. ముస్లిం మైనార్టీ కుటుంబాల మద్దతు ఎప్పటి లాగే ఈసారి కూడా బీఆర్ఎస్ పార్టీకి ఉంటుందని ఎమ్మెల్యే కృష్ణారావు గతం కంటే రెట్టింపు మెజారిటీతో గెలుపొందడం ఖాయమని మహమూద్ ఆలీ అన్నారు. శనివారం అల్లాపూర్ డివిజన్‌లోని సర్వేనెంబర్ 18లో ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మహ్మద్ ఆలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడుతున్నారని, అదేవిధంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కృష్ణారావు కూడా అందరిని కలుపుకుని వెలుతూ అందరి వాడిగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. అనంతరం మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ముస్లిం కుటుంబీకులు సోదర సోదరిమణులు అందరు సుఖ సంతోషాలతో పండుగలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, కార్పోరేటర్లు సబీహాగౌసుద్దీన్, ముద్దం నర్సింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, మాజీ కార్పోరేటర్ పగుడాల బాబూరావు, మాధవరం రంగారావు, నియోజవర్గం మైనార్టీసెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్, ఇజాజ్ అహ్మద్, ఇర్ఫాన్, రహీం, ఓమర్, జాహేద్ షరీఫ్ బాబా, ఐలయ్య, వీరారెడ్డి, రమేష్, నాగుల సత్యం, టి.బ్రహ్మ, సయ్యద్ రియాజ్, యోగిరాజు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఎండలు మండిపోతున్నాయి

ఉదయం 9గంటల నుంచే భానుడు ప్రతాపం

బయటకు రావాలంటే జంకుతున్న జనం

ప్రైవేట్ ఉద్యోగులు, చిరు వ్యాపారులకు తప్పని తిప్పలు

జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్న డాక్టర్లు

హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: నగరంలో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 9గంటల నుంచి భానుడు ప్రతాపం చూపుతున్నాడు. మధ్యాహ్నానికి వడగాడ్పులు వీయడంతో రోడ్లుపై ప్రయాణించే వారు, పాదాచారులు ఆపసోపాలు పడుతున్నారు. 35 నుంచి 40డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదువుతూ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కాలు తీసి బయటపెట్టాలంటే వణికిపోతున్నారు. తాజా శనివారం హైదరాబాద్‌లో 37డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. గత ఎనిమిదేళ్ల తర్వాత ఏప్రిల్‌లో అత్యధికంగా ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదు కావడటంతో.. ఈనెలలోనే పరిస్థితి ఇలా ఉంటే రానున్న రెండునెలలు ఇంకెలా ఉంటుందో అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే హైదరాబాద్‌రోడ్లు జనం లేక వెలవెలబోతున్నాయి. చిరువ్యాపారులు, ఆటోడ్రైవర్లు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఒవైపు ఎండ తాకిడికి జనం బయటికి రాకపోవడంతో అమ్మకాలు లేక చిరువ్యాపారులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో తప్పితే జనం బయటకు రావడం లేదు. అధికంగా నమోదువుతున్న ఉష్ణోగ్రతలతో కేవలం మనుషులే కాకుండా పక్షులు, జంతువులు కూడా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాయి. పగటి వేళల్లో జనం బయటకు రాకపోవడంతో ఆర్టీసి బస్సులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. 2015 సంవత్సరం తర్వాత ఏప్రిల్ మాసంలో అత్యధికంగా ఈ ఏడాదే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

జాగ్రత్తలు తప్పనిసరి.. ఏడాదికేడాది ఉష్ణోగ్రతలు పెరుగుతుండటం ఈ ఏడాది ఒక్కసారిగా నాలుగైదు డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవ్వడం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుంది. ప్రజలు హెచ్చరికలను పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు వృద్ధులు, చిన్నపిల్లలపైన తీవ్ర ప్రభావం చూపుతాయంటున్నారు. ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఎండ తీవ్రత అధికంగా ఉంటుంది. ఆసమయంలో బయట తిరగకూడదని డాక్టర్లు సూచిస్తున్నారు. ముఖ్యంగా వడదెబ్బ తగిలే అవకాశం ఉందని.. వీటితోపాటు చర్మవ్యాధులు తలెత్తే అవకాశం ఉందంటున్నారు. మధ్యాహ్నం 12గంటల నుంచి సాయంత్రం 4వరకు ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి. ఆసమయంలో తప్పనిసరి పరిస్థితుల్లో తప్పితే బయటకు వెళ్లకూడదని.. వెళ్లాల్సి వస్తే గొడుగుతో పాటు గ్లూకోజ్ నీళ్లు, నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వెంట తీసుకెళ్లాలని వైద్యులు సూచిస్తున్నారు. రెండేళ్లలోపు పిల్లలు డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉండేందుకు తల్లిపాలు ఎక్కువసార్లు ఇవ్వాలని హితవు పలుకుతున్నారు.

జీవో 58,59 అర్హులకు ఇళ్ల పట్టాల పంపిణీ

నేరెడ్‌మెట్ ఏప్రిల్ 15 ప్రభాతవార్త: మల్కాజిగిరి రెవెన్యూ సర్కిల్ పరిధిలో జీవో 58,59లకు దరఖాస్తు చేసుకున్న అర్హులకు శనివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు ఇళ్ళ పట్టాలను మల్కాజిగిరి తహశిల్దార్ కార్యాలయంలో అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజిగిరి రెవెన్యూ సర్కిల్ పరిధిలో జీవో నెం 58,59లకు దరఖాస్తు చేసుకున్న వారిని అర్హులుగా గుర్తించి వారికి పట్టాలను అందించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో జీవో 58,59ల్లో అర్హులను గుర్తించి వారికి సైతం పట్టాలను అందించే దిశగా కృషి చేస్తామన్నారు.

సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలి

సైబర్ క్రైమ్ డిసిపి అనూరాధ

సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న డిసిపి అనూరాధ, చిత్రంలో తీగల కృష్ణారెడ్డి, ఎల్‌బినగర్ డిసిసి సాయిశ్రీ తదితరులు

సరూర్‌నగర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ డిసిపి అనూరాధ సూచించారు. మీర్‌పేట్ మేడిబౌలిలోని టికెఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం సైబర్ సెక్యూరిటీ, అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. టికెఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సహకారంతో రాచకొండ సైబర్ క్రైమ్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ అవగాహన సదస్సులో డిసిపి మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో సైబర్ నేరాలు, మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయనీ ఇందుకు ప్రజలకు వాటిపై అవగాహన లేకపోవడమే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే, టికెఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ తీగల కృష్ణారెడ్డి, ఎల్‌బినగర్ డిసిపి సాయిశ్రీ, వనస్థలిపురం ఎసిపి పురుషోత్తంరెడ్డి, సైబర్ క్రైమ్ ఎసిపి వెంకటేశ్, ఇన్స్పెక్టర్ కిరణ్‌కుమార్, మీర్‌పేట్ ఇన్స్పెక్టర్ మద్ది మహేందర్‌రెడ్డి, ఎస్ఐ బద్యానాయక్ పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించకపోతే..

ఆ ప్రభుత్వాలకు అధికారంలో కొనసాగే అర్హతలేదు

ఎమ్మెల్సీ నర్సిరెడ్డి హెచ్చరిక

ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ ఎ.నర్సిరెడ్డి

చిక్కడపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో పెన్షనర్ల సమస్యలు పరిష్కరించకపోతే ఆ ప్రభుత్వాలను అధికారంలో నుంచి తొలగించాలని శాసనమండలి సభ్యుడు ఎ.నర్సిరెడ్డి అన్నారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్‌పర్సన్స్ అసోసియేషన్ రెండు రోజుల పాటు జరిగే 5వ మహాసభలు శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.కృష్ణమూర్తి, ఎం.రంగయ్య ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. మహాసభలను ప్రారంభించిన అనంతరం నర్సిరెడ్డి మాట్లాడుతూ ఈపీఎస్ పెన్షనర్లకు మినిమం పెన్షన్‌ను రూ.9వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల జేఏసీ చైర్మన్ కె.లక్ష్మయ్య మాట్లాడుతూ ఏప్రిల్ 30లోగా రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను పరిష్కరించకపోతే మే నెలలో పెద్దఎత్తున ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎంఎన్.రెడ్డి మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగుల 11వ వేతన సవరణ కమిషన్ పెన్షనర్ల సమస్యలను పట్టించుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు నేత ఎస్.వీరయ్య మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలన్నింటికీ మూలం కేంద్ర ప్రభుత్వ విధానాలేనని, పిఎఫ్ఆర్డీఏ చట్టాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్టిఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు చావారవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకూ, పెన్షనర్లు గతంలో ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉద్యమించిన తర్వాతనే 2018 పిఆర్‌సి వచ్చిందనీ, 2023 పిఆర్సీ కావాలంటే మళ్లీ ఐక్యఉద్యమం అవసరం ఉందని, ఆ ప్రయత్నం చేస్తున్నామనీ, 2023 పిఆర్సీ కమిషన్ నియమించాలని, గత వేతన సవరణ కమిషన్ సూచనలు 20 సంవత్సరాల సర్వీసు ఉద్యోగులకు పూర్తి పెన్షన్ చెల్లించాలని అన్నారు. జాతీయ పెన్షనర్ల కోఆర్డినేషన్ కమిటీ ఉపాధ్యక్షుడు అతుల్ దిగే, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌కె.శర్మ మాట్లాడుతూ పెన్షనర్ల కుటుంబాలను రోడ్డుమీదకు తెచ్చిన ప్రభుత్వాలకు అధికారంలో కొనసాగే అర్హత లేదని, అయితే సమస్యలు పరిష్కరించాలని, లేకపోతే దించివేస్తామని హెచ్చరించారు.

మాపాలన దేశమంతా తెచ్చేందుకు బీఆర్ఎస్ పుట్టింది : ఎంపి రంజిత్‌రెడ్డి

రూ.100.కోట్లతో గండిపేట్‌ను పర్యాటక కేంద్రంగా మారుస్తున్నాము

సైనికుల్లా పోరాడి వచ్చే ఎన్నికల్లో విజయం సాధిద్దాము : ప్రకాశ్‌గౌడ్

బిఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపల్ ఆత్మ

రవీంద్రభారతిలో 3రోజులపాటు పద్యనాటకోత్సవాలు

తెలుగుజాతి కళావైభవం వైభోగం పద్యనాటకాలు : తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి

పద్యనాటకోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రమణాచారి, అనిల్‌కుమార్, గుమ్మడి గోపాలకృష్ణ, సతీష్‌లు

నాంపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : తెలుగుజాతి కళా వైభవాన్ని, వైభోగాన్ని చాటిచెప్పే పద్యనాటకాలు తెలుగువారి స్వంతమని, పద్య నాటకాలు వినోదంతోపాటు సందేశాలను అందిస్తూ సంఘ సంస్కరణలకు వారధిగా నిలుస్తున్నాయని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఛైర్మన్ డా. కె.వి.రమణాచారి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో గుమ్మడి గోపాలకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్థ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఈ నెల 17, 18, 19 తేదీల్లో 3రోజులపాటు రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ప్రతీరోజూ రాత్రి 6.15గంటల నుండి వైభవోపేతంగా నిర్వహిస్తున్న పద్యనాటకోత్సవాల బ్రోచర్‌ను డా. కె.వి. రమణాచారి ప్రఖ్యాత రంగస్థల నటుడు కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ, దేవాదాయశాఖ కమిషనర్ అనిల్‌కుమార్, సంస్థ సభ్యుడు సతీష్‌లతో కలిసి బొగ్గులకుంటలోని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ కార్యాలయం ధార్మికభవన్‌లోని తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు కార్యాలయంలోని తన చాంబర్‌లో శనివారం ఉదయం జరిగిన మీడియా సమావేశంలో ఆవిష్కరించి ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ రంగస్థల నటుడుగా పేర్గాంచిన గుమ్మడి గోపాలకృష్ణ పద్యనాటక ప్రదర్శనలో విశేష ప్రతిభావంతుడు, ఆయనకు ఆయనేసాటని కొనియాడుతూ నాటకరంగానికి అద్భుత వైభవాన్ని తీసుకురావడానికి జిజికె ఫౌండేషన్‌ను స్థాపించి చేస్తున్న కళాసేవ అభినందనీయం, అనితరసాధ్యమని, సంస్థ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న 3రోజుల పద్య నాటకోత్సవంలో బలిజేపల్లి లక్ష్మీకాంతకవి రచన, గుమ్మడి గోపాలకృష్ణ దర్శకత్వంలో సత్యహరిశ్చంద్ర (వారణాసి ఘట్టం నుండి); ఆకెళ్ళ రచన, గుమ్మడి గోపాలకృష్ణ దర్శకత్వంలో శ్రీనాథుడు; డా. డి.విజయభాస్కర్ రచన, గుమ్మడి గోపాలకృష్ణ పద్యరచన-దర్శకత్వంలో యోగి వేమన పద్యనాటకాలను ప్రదర్శిస్తున్నట్లు, ప్రధాన పాత్రల్లో కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ నటిస్తున్నట్లు రమణాచారి వివరించారు.

ఉచిత వైద్యం అందించిన వైద్యబృందం

ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన

తార్నాక, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: శాంతినగర్‌లోని తక్షశిల పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరానికి మంచిస్పందన వచ్చింది. రెండు రోజుల పాటు స్పార్కిల్ దంత వైద్యశాల వైద్య సిబ్బంది సామాజిక సేవాకార్యక్రమంలో భాగంగా పలువురి విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ప్రముఖ వైద్యులు ప్రతిభ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో విద్యార్థులతో పాటు వారి తల్లి,తండ్రులు, పాఠశాల టీచర్లు సేవందుకున్నారు. ఖరీదైన స్కేలింగ్ కూడా ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ భాగ్యలక్ష్మి, హెచ్.ఆర్ భాను, ప్రిన్సిపల్ తనుప్రీత్, ప్రిన్సిపాల్ నవీన్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ మహిపాల్ రెడ్డి, హెచ్ఎం.నాజ్‌మాతో పాటు పలువురు పాల్గొన్నారు. కాగా సేవందించిన వారిలో స్కూల్ పూర్వ విద్యార్థి అమృత కూడా సేవందించారు.

అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పది: జంపనప్రతాప్

1వ వార్డు బాపూజీ నగర్‌లో అన్నదానం చేస్తున్న జంపనప్రతాప్ లయన్స్‌క్లబ్ అధ్యక్షులు వృద్వీనాథ్ తదితరులు

కంటోన్మెంట్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: పేదలకు అన్నదానం చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. బోయిన్‌పల్లికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వృద్వీనాథ్ ఆధ్వర్యంలో శనివారం 1వ వార్డు బాపూజీ నగర్ నల్ల పోచమ్మ వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వృద్వీనాథ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు ప్రేమ్‌కుమార్, రాహుల్, రామారావు, అజీత్, నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మహనీయుల జయంతి ఉత్సవాల క్రికెట్ టోర్నమెంట్

క్రీడాకారులను అభినందిస్తున్న ఇన్స్‌పెక్టర్ ఆంజనేయులు

తార్నాక, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: మహనీయుల జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఉస్మానియా యూనివర్సిటీ రీసర్చ్ స్కాలర్స్ కృష్ణ అంబేద్కర్, నరసింహ, చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గత 10 రోజుల పాటు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది. 36టీంలు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. ఫైన్ మ్యాజ్‌లో టిఎస్‌యూ విన్నర్, రన్నగా విజన్ 60 ఎమ్మెల్యే టీమ్‌లు గెలుపొందాయి. గెలుపొందిన వారిని ఒ.యూ అదనపు ఇన్స్‌పెక్టర్ ఆంజనేయులు అభినందించారు. నిర్వాహకులు గడ్డం ప్రవీణ్, తగరపు ప్రవీణ్, నవీన్, భరత్‌కుమార్, వెంకటేష్, ప్రశాంత్, కల్యాణ్, విద్యార్థులు, పాల్గొన్నారు.

ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి

వనస్థలిపురం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : బి.యన్. రెడ్డి నగర్ డివిజన్ పరిధిలో డాక్టర్ దాసరి సంతోష్ యాదవ్ నూతనంగా నిర్మించిన శ్రీ సాయి నేత్రాలయ ఐ ఆసు పత్రిని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు, నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ ఈ ఆస్పత్రి అంచలంచెలుగా అభివృద్ధి చెందాలని, రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఆయన యాజమాన్యాన్ని కోరారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ ఉప ముఖ్యమంత్రి టి రాజయ్యను సన్మానిస్తున్న అభిమానులు

గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలి

ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి

నిజాంపేట్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేశారని, గతంలో కరెంటు కోతలతో అనేక ఇబ్బందులు పడ్డారని, తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తరువాత కరెంటు కోతలు లేకుండా నిరంతరంగా విద్యుత్ సరఫరా కొనసాగుతుందన్నారు. అణగారిన వర్గాలకు మేలు చేసే విధంగా కృషి చేసిన అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అదే విధంగా అంబేద్కర్ విగ్రహాన్ని నగరం నడిబొడ్డున ఏర్పాటు చేసి సీఎం కేసీఆర్ ఘనంగా నివాళులు అర్పించారన్నారు. హైదరాబాద్ నగరంలో అనేక ఫ్లై ఓవర్లు, రోడ్డు విస్తరణ పనులు చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. బీజేపి ప్రభుత్వం దేశ సంపదను, అంబానీ, అదానీకు దోచి పెడుతోందని, కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే సీబీఐ, ఐటీ, ఈడీ దాడులతో హింసిస్తోందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, ఫ్లోర్ లీడర్ ఆగం పాండు, బీఆర్ఎస్ నాయకులు రంగరాయ ప్రసాద్, కొలన్ గోపాల్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, సోమేయష్ యాదవ్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

గంపల బస్తీలో రంజాన్ తోఫాల పంపిణీ

తోఫాలను అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి

జీడిమెట్ల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధి గంపల బస్తీలోని మసీదు వద్ద పేద ముస్లింలకు శనివారం మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి రంజాన్ తోఫాలను అందజేశారు. ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ మాసంలో ఆర్థికంగా వెనుకబడిన ముస్లిం కుటుంబాలకు రంజాన్ కానుకల రూపంలో దుస్తులు, నిత్యావసర సరుకులు అందజేస్తుందన్నారు. ఈ రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ప్రశాంతంగా, ఆనందోత్సవాలతో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్, మసీదు కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

పేదలకు వరంగా మారిన సిఎం సహాయ నిధి : ఎమ్మెల్యే

మంచిరేవులకు చెందిన అశోక్‌కు రూ.60.వేల సీఎం సహాయ నిధి చెక్కును అందజేస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : నిరుపేదలకు సిఎం సహాయ నిధి వరంగా మారిందని రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం గండిపేట మండలం మంచిరేవులకు చెందిన అశోక్‌కు రూ.60.వేల సీఎం సహాయ నిధి చెక్కును మాజీ సర్పంచ్, నార్సింగి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మేకల ప్రవీణ్‌యాదవ్, దేవాలయ కమిటీ ఛైర్మన్ పొన్న రమేష్‌లతో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్‌ను ఇప్పించడం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ నిరుపేదలను ఆదుకోవాలన్న ఉద్దేశంతోనే సీఎం సహాయ నిధికి భారీగా నిధులు వెచ్చిస్తున్నారన్నారు. సమైఖ్య పాలనలో ఏడాదికి 20మందికి మాత్రమే వచ్చేవని, ఇప్పుడు ఏడాదికి వెయ్యి మంది వరకు ఇప్పించడం జరుగుతుందన్నారు.

మహిళా పోలీసులు అధైర్య పడకుండా ధైర్యంతో ఉద్యోగం చేయాలి : సిపి సి.వి.ఆనంద్

సమావేశంలో పాల్గొన్న నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్,పోలీస్ ఉన్నతాధికారులు,మెగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ డైరెక్టర్లు

చార్మినార్,ఏప్రిల్ 15 ప్రభాతవార్త : నేడు మహిళలు అన్ని రంగాలలోను ముందుంటున్నారని, నగర పోలీస్ శాఖలో 11.5 శాతం మహిళా మహిళా ఉద్యోగులు పని చేస్తున్నారని నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ అన్నారు. పాతబస్తీ పెట్లా బూర్జులోని సిఎఆర్ హెడ్ క్వార్టర్స్‌లో మెగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రెక్చర్స్ లిమిటెడ్ సంస్థ పోలీస్ మహిళా అధికారులు మహిళా పోలీసుల చిన్నారుల కోసం నిర్మిస్తున్న క్రష్ భవనానికి సిపి సి.పి.ఆనంద్ శనివారం భూమి పూజ చేశారు.అనంతరం జరిగిన సమావేశంలో పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో మహిళలు పని చేయటం చాలా కష్టమని,అయినప్పటికి మహిళా పోలీసులు అధైర్య పడకుండ ధైర్యంతో ఉద్యోగాలు చేయాలని తెలిపారు.పెట్లాబూర్జు సిఎఆర్ హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు నిర్మించనున్న క్రష్ భవనం నవంబరు 14వ తేదీ నాటికి పూర్తివుతుందని,సిఎఆర్‌లో ఉన్న 600 మంది మహిళా పోలీస్ అధికారులు,మహిళా పోలీసులు, సౌత్ జోన్,సౌత్ ఈస్ట్ జోన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులకు క్రష్ భవనం ఎంతోగానో ఉపయోగపడుతుందని ఆయన తెలియజేశారు. మహిళా పోలీసులు తమ చిన్నారులను క్రష్‌లో వదిలి పెట్టి డ్యూటీలకు వెళ్లి తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో తమ వెంట పిల్లలను తీసుకెళ్ల వచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మెగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రెక్చర్స్ లిమిటెడ్ డైరెక్టర్లు పమిరెడ్డి రమారెడ్డి, డాక్టర్ రవిరెడ్డి, మంజుల రెడ్డి, నగర పోలీస్ అదనపు కమిషన్ ఎ.ఆర్.శ్రీనివాస్‌రావు,సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ జాయింట్ సిపి ఎం.శ్రీనివాస్, డిసిపి శిరీష రాఘవేంద్ర,సౌత్ జోన్ డిసిపి సాయి చైతన్య,చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్,ఇన్‌స్పెక్టర్ గురునాయుడు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

మాదిగల అభ్యున్నతి కోసం కృషి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డిక్కా సంస్థ ఛైర్మన్ రాగటి సత్యం,అధ్యక్షుడు భవానికుమార్‌లు

సికింద్రాబాద్, ఏప్రిల్ 15 ప్రభాతవార్తః నిరుపేద మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగడానికి సహకరించడానికే తాము డిక్కా సంస్థను ఏర్పాటు చేశామని ఆ సంస్థ ఛైర్మన్ రాగటి సత్యం తెలిపారు. శనివారం బన్సీలాల్‌పేట్ బీజేఆర్ నగర్‌లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు రాగటి భవాని కుమార్‌తో కలిసి మాట్లాడారు. అణగారిన కులాల పారిశ్రామిక నిశ్చయ కార్యాచరణ వాణిజ్య మండలి (డిక్కా) పేరుతో రిజిస్టర్ చేయబడిన తమ సంస్థ ద్వారావ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీల అభ్యున్నతి కోసం విజయవంతంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి జాతీయ, రాష్ట్ర, మండల, గ్రామ స్థాయిలలో ప్రజా చైతన్య కార్యాక్రమాలు, అవగాహన శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు డిక్కా సహకారం కోసం బన్సీలాల్‌పేట్ బీజేఆర్ నగర్‌లోని తమ కార్యాలయానికి వచ్చి నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు.

ఈనెల 22న దళిత చైతన్య సదస్సు.. ఈనెల 22న డిక్కా సంస్థ ఆధ్వర్యంలో పూలే, అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ మహనీయులకు నివాళి అర్పించేందుకు మహాసభ, దళిత చైతన్య సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో సంస్థ సభ్యులు డాక్టర్ ఎం. శివకుమార్ లాల్, జి. నర్సింగ్‌రావు, బి. కృష్ణంరాజు, కే. గాంధీ కుమార్‌లు పాల్గొంటారని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం: బీఆర్ఎస్

సికింద్రాబాద్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు బన్సీలాల్‌పేట్ డివిజన్ పద్మారావునగర్ వెంకటేశ్వరనగర్ కాలనీలో పద్మారావునగర్ బీఆర్ఎస్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమర్ గౌడ్ పర్యటించి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ గల నాగదేవత దేవాలయం పున: ప్రతిష్టాపనకు సొంత నిధులతో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నిర్ణయిచారు. ఇందుకోసం ఆలయాన్ని సందర్శించారు. కాలనీలో డ్రైనేజీ, వీధి దీపాలు, విద్యుత్ సమస్యలు త్వరలోనే పరిష్కరించబడతాయని పవన్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఈ కార్యాక్రమంలో జలమండలి డీజీఎం వై. కృష్ణ, ఏఈ ఆంజనేయులు, నవీన్, సునీత, శ్రీనివాస్, శ్రీకాంత్‌రెడ్డి, నేతలు వెంకటేషన్‌రాజు, ముక్కశ్రీను, లంబు శ్రీను, వెంకట్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలో మహిళా క్రికెట్‌కు ఆదరణ లభిస్తుంది

యువ మహిళా క్రికెటర్ గొంగడి త్రిష

ఫుడ్ పెస్టివల్‌లో పాల్గొన్న యువ క్రికెటర్ గొంగడి త్రిష

హైదరాబాద్, ఏప్రిల్ 15,ప్రభాతవార్త: దేశంలో రోజురోజుకు మహిళా క్రికెట్‌కు మంచి ఆదరణ లభిస్తుందని యువ మహిళా క్రికెటర్ గొంగడి త్రిష అన్నారు. అండర్ 19 విమెన్ వరల్డ్‌కప్ జట్టులో సభ్యురాలిగా ఉండటం చాలా ఆనం దంగా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా క్రికెటర్లకు మరింత చేయూత ఇవ్వాలని కోరారు. ఈమేరకు శనివారం హైదరాబాద్ బం జారాహిల్స్‌లో ఐపిఎల్ థీమ్‌తో రీజెన్సీ కాలేజీ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫుడ్‌ఫెస్టివల్‌కు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్రిషను కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది ఘనంగా సన్మానించారు. కళాశాల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఐపిఎల్ థీమ్‌పై ఆహారపు పోటీలను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ రమేష్‌రెడ్డి తెలిపారు. ఇలాంటి పోటీల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యంతోపాటు వారికి ప్రాక్టికల్‌గా ఎంతో ఉప యోగకరంగా ఉంటుందన్నారు. క్రికెట్ స్టేడియం, పిచ్, క్రికెట్‌బాల్స్, బ్యాట్స్ థీమ్స్‌తో హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు 100రకాల ఫుడ్స్‌ను వండి వార్చారు. విద్యార్థులు తయారు చేసిన వివిధరకాలైన ఆహారపు రుచులను యువ మహిళా క్రికెటర్ త్రిష ఆస్వాదించి అభినందించారు.

హెల్మెట్ ధరించడం సామాజిక బాధ్యత

సామాజిక కార్యకర్త, సిల్వర్ డ్రాప్స్ సంస్థల ఛైర్మన్ జె.శ్రీనివాసరావు

సరూర్‌నగర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: హెల్మెట్‌ను ధరించడం నిబంధనగా కాకుండా ఒక సామాజిక బాధ్యతగా భావించాలని సామాజిక కార్యకర్త, సిల్వర్ డ్రాప్స్ సంస్థల ఛైర్మన్ జె.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ట్రాక్స్ ఎస్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ సహకారంతో మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడలో సిల్వర్ డ్రాప్స్ హై స్కూల్ ఆధ్వర్యంలో ద్విచక్రవాహనదారులకు నాణ్యమైన హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ప్రజలకు హెల్మెట్ వాడకం ఆవశ్యకతపై నిర్వహించిన ద్విచక్ర వాహనాల ర్యాలీని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, ట్రాక్స్ ఎస్ సొసైటీ సంస్థ ఇంఛార్జి ఆరాధనలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ విలువైన ప్రాణాలను ద్విచక్ర వాహనదారులు కాపాడుకోవాలనే సదుద్దేశ్యంతోనే హెల్మెట్ వాడకంపై ప్రచారం చేసి పంపిణీ చేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిల్వర్ డ్రాప్స్ విద్యా సంస్థల ప్రిన్సిపాళ్ళు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పాతబస్తీలో విద్యుత్ ఉద్యోగిపై దాడి

చార్మినార్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : విద్యుత్ ఉద్యోగిపై దాడి జరిగిన సంఘటన శు క్రవారం డబీర్‌పుర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం.. మొగల్‌పుర విద్యుత్ సబ్ స్టేషన్‌లో మహ్మద్ ఆరిఫ్ ఆర్టిజన్ గ్రేడ్ 3గా పని చేస్తున్నాడు.కాగా శుక్రవారం ఆర్టిజన్ మహ్మద్ ఆరిఫ్ దారుషిఫాలోని సయ్యద్ ముంతజార్ ఇంట్లో విద్యుత్ మీటర్‌లో బిల్లు తీయటానికి వెళ్లాడు.అదే సమయంలో ఇంటి యజమాని సయ్యద్ ముంతజార్.విద్యుత్ ఉద్యోగి మహ్మద్ ఆరిఫ్‌ల మధ్య వివాదం జరిగింది.సయ్యద్ ముంతజార్ మహ్మద్ ఆరిఫ్‌పై దాడి చేశాడు.ఆర్టిజన్ మహ్మద్ ఆరిఫ్‌పై దాడి జరిగిన విషయాన్ని మొగల్‌పుర విద్యుత్ సబ్ స్టేషన్ ఎఇ జి.ఎల్.ఎన్. రాజు డబీర్‌పుర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

రంజాన్ పండుగను ముస్లిం సోదరులు సంతోషంగా జరుపుకోవాలి

కార్పోరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి

ముస్లి సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్న కార్పోరేటర్

సంజీవరెడ్డి నగర్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : పేదలు కూడా సంతోషంగా రంజాన్ పండుగ జరుపుకోవాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ కులమతాలకు అతీతంగా అన్ని పండుగలకు కానుకలను అందజేస్తున్నారని సనత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం సనత్‌నగర్ డివిజన్‌లోని జాఫ్రి మసీద్ ప్రాంగణంలో జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పోరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి విచ్చేసి పంపిణీ ముస్లిం సోదరులకు కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొలను బాల్‌రెడ్డి, జా ఫ్రి మజీద్ సదర్ సయ్యద్ నొమనుద్దీన్, సరాఫ్ సంతోష్, ఖలీల్‌బేగ్, జమీర్, అబ్రార్, వాసిం పాల్గొన్నారు.

నీటి దానం గొప్పది : శ్రీగణేష్

టీచర్స్‌కాలనీలో చలివేంద్రాన్ని ప్రారంభించిన శ్రీగణేష్

తిరుమలగిరి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: వేసవిలో ప్రజల దాహార్థిని తీర్చేందుకు కంటోన్మెంట్ బోర్డు 7వ వార్డు పరిధి టీచర్స్‌కాలనీలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని శ్రీగణేష్ అన్నారు. శనివారం టీచర్స్‌కాలనీ సభ్యుల విన్నపం మేరకు శ్రీగణేష్ ఆధ్వర్యంలో 17వ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నిదానాల్లో కన్న మంచినీటి దానం గొప్పదన్నారు. మండుతున్న వేసవిని పరిగణలోకి తీసుకొని కాలనీ సభ్యుల విన్నపం మేరకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో టీచర్స్‌కాలనీ అధ్యక్షులు బిక్షపతి రెడ్డి, కాలనీ ఎసభ్యులు శ్రీనివాస్ రెడ్డి, నారాయణ, ఆనంద్ రావ్, శ్రీధర్ రెడ్డి, మంజూ, భార్గవి, హన్మంత్ రెడ్డి, మాధవరావ్ తదితరులు పాల్గొన్నారు.

మే 6నుంచి 8వరకు "గొల్లకలాపం"పై కార్యశాల

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న వసుంధర, వేమరాజు విజయ్‌కుమార్, సుధామాల తదితరులు

హైదరాబాద్, ఏప్రిల్ 15,ప్రభాతవార్త: హైదరాబాద్, ఏప్రిల్ 15,ప్రభాతవార్త: కలాపప్రక్రియ కూచిపూడి నాట్యప్రత్యేకత ఎన్నో శతాబ్దాలు ప్రాచుర్యం పొందిన భామాకలాపం ఒక కలాప ప్రక్రియ. 18వ శతాబ్దానికి చెందిన గొల్లకలాపానికి అంతటి ప్రాచుర్యం కలిగించాలనే ఉద్దేశ్యంతో ప్రముఖ సాంస్కృతి సంస్థ నవ్యనాటక సమితి 65వ వార్షికోత్సవాల్లో భాగంగా మే 6నుంచి 8వరకు గొల్లకలాపంపై కార్యశాల (వర్క్‌షాప్) నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షులు వేమరాజు విజయ్‌కుమార్, సమన్వయ కర్త నిష్టల సుధామాల తెలిపారు. ఈమేరకు శనివారం సమితి కార్యలయంలో డిప్యూటీ డైరెక్టర్ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ జి.వసుంధర చేతులమీదుగా గోడపత్రిను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అభిరుచి కలిగిన నృత్య గురువులు, యువకళాకారులు, ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శ్రీకృష్ణతెలుగు భాషా నియలయంలో రిగే ఈవర్క్‌షాప్‌లో ఆసక్తిగల వారు సంప్రదించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో నృత్యగురువులు రేణుకాప్రభాకర్, శ్రీలత వాణీరమణలు పాల్గొన్నారు.

ప్రజలకు కనీస వసతుల కల్పనే లక్ష్యంగా అభివృద్ధి పనులు: మంత్రి సబితా ఇంద్రారెడ్డి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: ప్రజలకు కనీస వసతులను కల్పించడమే లక్ష్యంగా పని చేస్తూ అభివృద్ధి పనులు జరిపిస్తున్నామని రాష్ట్ర విద్య

పొంగి పొర్లుతున్న డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

సింధు కాలనీలో పొంగుతున్న డ్రైనేజీని పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు నెమలి ఆనంద్

బేగంపేట ఏప్రిల్ 15, ప్రభాతవార్త : అది ఎంతో సంపన్నులు,వ్యాపారస్తులు ఉండే ప్రాంతం. ఎస్పీరోడ్డు సింధికాలనీ. 15 రోజులుగా సింధికాలనీలోని వీధి నెంబరు 2 ఆగ్రావాలా స్వీట్ హౌజ్ పక్కన డ్రైనేజీ నీరు పైకి ఉబికి వస్తూ రోడ్లపై పారుతుంది. ఇది తీవ్ర దుర్వాసన వెదజల్లుతుండటంతో పాటు ఆ ప్రాంతంలో వాహనాలు వెళ్లే సమయంలో డ్రైనేజీ నీరు చింది పడుతుంది. ఇది ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. అయితే కాలనీ వాసులు ఈ విషయాన్ని సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసికెళ్లినప్పటికీ వారు పట్టించుకోక పోవడంతో ఈ సమస్యను ఇటీవల జీహెచ్ఎంసీ ఎన్నికలలో బేగంపేట కార్పోరేటర్‌గా బీజేపీ తరుపున పోటీ చేసిన ఆర్ రాజ్యలక్ష్మి ఆనంద్ దృష్టికి తీసికెళ్లారు. సమస్య గురించి తెల్సిన వెంటనే బీజేపీ నాయకులు నెమలి ఆనంద్(నందూ) వెంటనే సింధు కాలనీకి చేరుకుని డ్రైనేజీ నీరు పొంగి రోడ్లపై పారుతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న విషయాన్ని మూడు రోజుల క్రితం బేగంపేట వాటర్ వర్క్స్ మేనేజర్ దృష్టికి తీసికెళ్లారు. ఆ అధికారి నుంచి స్పందన లభించకపోవడంతో శనివారం నెమలి ఆనంద్ ఈ సమస్యను డీజీఎమ్ శశాంక్ దృష్టికి తీసికెళ్లారు. స్పందించిన ఆయన వెంటనే సిబ్బందిని ఆ ప్రాంతానికి పంపించి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందీప్‌వర్మ, మధుసూధన్, కాలనీ మెంబర్లు రోషణ్‌లాల్,దీపక్ మహరాజ్ కిషోర్ దుస్సిజా డాక్టర్ చరన్ పర్యానీ పాల్గొన్నారు.

నీటి ముంపు ప్రాంతంలో కార్పోరేటర్ పర్యటన

అంబేద్కర్‌నగర్ వరద ముంపు ప్రాంతంలో సమస్యను తెలుసుకుంటున్న కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: నాచారం అంబేద్కర్‌నగర్‌లో రెండు రోజుల క్రితం కురిసిన కొద్దిపాటి వర్షానికే పటేల్ కుంట చెరువులో నుంచి ఇండ్లలోకి నీరు వచ్చింది. దీంతో బస్తీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న కార్పోరేటర్ శాంతిసాయిజన్ శేఖర్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి స్థానికులతో సమస్యను తెలుసుకున్నారు. అంబేద్కర్‌నగర్‌లో కొత్తగా నిర్మిస్తున్న బ్రిడ్జి కోసం నీటిని డైవర్షన్ చేసిన పైపులు వరద దాటికి తట్టుకోలేక పక్కనే ఉన్న బస్తీల్లోకి వచ్చిందని కార్పోరేటర్ పేర్కొన్నారు. నాలుగు కుటుంబాలు ఇబ్బందులు పడ్డారని వారికి పక్కనే ఉన్న లాల్‌బహదూర్ శాస్త్రి సామాజిక భవనంలో వసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బిడ్జి డైవర్షన్ తొలగించి నాలాను ప్రారంబిస్తే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. అదేవిధంగా కార్తికేయనగర్‌లో కూడా కొనసాగుతున్న బ్రిడ్జిపనులను త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఈ హరిలాల్, ఇప్యూటీ ఇంజనీర్ రూపాల, ఇంజనీర్ లింగారు, వర్క్‌ఇన్స్‌పెక్టర్ విజయ్‌కుమార్, టీఆర్ఎస్ నాయకులు ముత్యం రెడ్డి,కొరపాక అంజి, కట్టబుచ్చన్న గౌడ్, సాయిజన్ శేఖర్, వాసు, రామకృష్ణ, శివ, రవీందర్ రెడ్డి, తిరుపతి, జహంగీర్, నరసింహ్మ, జావేద్ తధితరులు పల్గొన్నారు.

జామియా మసీదులో రంజాన్ కానుకల పంపిణీ.. నాచారంలోని జామియా మసీదులో రంజాన్ పండుగ సదర్భంగా కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ రంజాన్ తోఫాలను పలువురికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

నార్సింగి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : టిప్పర్ డ్రైవర్ అజాగ్రత్త డ్రైవింగ్‌కు ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడు. ఈ దుర్ఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గండిపేట మండలం గంధంగూడ గ్రామానికి చెందిన వడ్ల చంద్రమౌళి కుమారుడు వడ్ల అనిల్(39) ఇంటీరియర్ డిజైనర్‌గా పని చేస్తుంటాడు. ఇతడు శనివారం ఉదయం 9.గంటలకు తన ఇంటి నుంచి కోకాపేట్‌లోని మైహోం తక్షయ వద్దకు పని కోసం బయలు దేరి వెళ్లాడు. నార్సింగిలోని ఎన్‌సిసి అర్బన్ రోటరీ-2 సమీపంలోకి రాగానే వెనుక నుంచి అతి వేగంగా దూసుకు వచ్చిన టిప్పర్(టిఎస్ 08యుజె 3787) ఢీకొట్టింది. దీంతో ద్విచక్రవాహనం నుంచి అనిల్ రోడ్డుపై పడ్డాడు. వేగం అదుపు కాకపోవడంతో టిప్పర్ అనిల్ పైనుంచి వెళ్లింది. దీంతో తీవ్రంగా గాయపడ్డ అనిల్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. విషయం తెలుసుకున్న నార్సింగి పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహంను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. భార్య నళిని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నార్సింగి పోలీసులు తెలిపారు.

ధరణి పోర్టల్ డిజిటల్ విపత్తు

తెలంగాణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోట నీలిమ

హైదరాబాద్, ఏప్రిల్ 15,ప్రభాతవార్త: ధరణిపోర్టల్ అమలు లోపాల కారణంగా గ్లోబల్ ఐటీ కేంద్రంగా ఉన్న హైదరాబాద్ చిత్ర దెబ్బతిన్నదని ఈలోపభూయిష్ట ల్యాండ్ రికార్డు డిజిటలైజేషన్ పోర్టల్ కారణంగా మొదటిస్థానంలో ఏర్పడిన తమ సమస్యల పరిష్కారం కోసం వేలాదిమంది పిటిషనర్లు ఎదురుచూస్తున్నారని తెలంగాణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోట నీలిమ అన్నారు. ఈమేరకు శనివారం ఉప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్ ఐటి హబ్ ఆఫ్ ఇండియా అని గొప్పలు చెప్పుకుంటున్న తెలంగాణ లాంటి రాష్ట్రంలో ఇలా జరగడం శోచనీయమన్నారు. అంతర్జాతీయ స్టాఫ్‌వేర్, కంప్యూటర్ కంపెనీలకు ప్రాధాన్యత కలిగిన కేంద్రంగా హైదరాబాద్ సాధించిన విజయాలను హైలెట్ చేయడంలో పాలక బిఆర్ఎస్ ప్రభుత్వం ఎటువంటి అవకాశాన్ని కోల్పోదని ముఖ్యంగా కెటిఆర్ హైదరాబాద్ పురోగతిని వ్యక్తిగత విజయగాథగా తరచూ ఉటంకిస్తారన్నారు. త్వరలో రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నందున ధరణి పోర్టల్ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని కానీ ధరణి పోర్టల్ కారణంగా స్పష్టమైన నష్టాలను ఎదర్కొన్న బాధిత ప్రజల్లో దీనిపై కోపం చల్లారలేదని పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
'ఇ' ప్రాక్యూర్‌మెంట్ ప్రకటన

సంక్షిప్త నిట్ నెం. 05/SE(M)సీకింద్రాబాద్ జోన్/GHMC/2023-24, తేది: 15.04.2023, వ.నెం.1, పనుల సంఖ్య: 01 పని, అంచనా మొత్తం (రూ.లక్షలలో): రూ. 98.50, బిడ్ దాఖలుకు ప్రారంభ తేది మరియు సమయం: 17.04.2023న మ.1.00గం.లు. బిడ్ సమర్పణకు ముగింపు తేది మరియు సమయం: 20.04.2023న మ.1.00గం.లకు. సంబంధిత అధికారి పేరు మరియు చిరునామా: SE, సీకింద్రాబాద్ జోన్, GHMC, సెల్ నెం. 9491642490. తదుపరి వివరములను @https://www.tender.telangana.gov.in పై చూడవచ్చును.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీరు, సికింద్రాబాద్ జోన్, GHMC.
DIPR.No.398-PP/CL/Advt/1/2023-24 తేదీ: 15.04.2023

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ

నిట్ నం. 03/EE-28/SBZ/GHMC/2023-24, పనిపేరు: నిర్వహణ పనులు ఇతరములు-5, అంచనా విలువ (రూ.లక్షలలో): 98.50, బిడ్ దాఖలుకు ప్రారంభ తేది మరియు సమయము: 13.04.2023న సా.4.30గం.లు, బిడ్ దాఖలుకు ముగింపు తేది మరియు సమయం: 20.04.2023న సా.4.30గం.లు, అధికారి పేరు మరియు చిరునామా, సెల్ నెం: ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, 9154796465. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ @http://www.tender.telangana.gov.in పై చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ సం-28, GHMC.
DIPR.No.392-PP/CL/Advt/1/2023-24 తేదీ: 15.04.2023

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ

నిట్ నం. 01/Cir-16/Engg-Div-16/SBZ/GHMC/2023 తేది: 12.04.2023
పనిపేరు: GHMC సికింద్రాబాద్ జోన్, అంబర్‌పేట సర్కిల్-16లో సివిల్ పనులు. టెండరు మొత్తం సొమ్ము: 293.51 లక్షలు. క్ర.సం.నెం. 1 నుండి 20. ప్రారంభ తేదీ: 15.04.2023 మ.3.00గం. నుండి. బిడ్ స్వీకరణకు చివరి తేదీ సమయం: 24.04.2023 మ.3.00గం. శ్రీ బి.వి.ఎస్.రాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-16, సర్కిల్-16, అంబర్‌పేట, సికింద్రాబాద్ జోన్ GHMC. సెల్ నెం. 6309920591,6309919062. సంబంధిత అధికారి చిరునామా: పైన పేర్కొన్నది. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.telangana.gov.in పై చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-16, SBZ, GHMC.
DIPR.No.386-PP/CL/Advt/1/2023-24 తేదీ: 15.04.2023

యండమూరి వీరేంద్రనాథ్‌కు రంగస్థల పురస్కారం, గోల్డ్‌మెడల్ బహూకరణ

రవీంద్రభారతి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, రాష్ట్ర ఫిలిం డెవపల్‌మెంట్ కార్పొరేషన్‌ల సౌజన్యంతో శ్రీ కళానికేతన్ హైదరాబాద్ 58వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ నాటక, టీవి, సినీరచయిత, దర్శకుడు, వ్యక్తిత్వ వికాస నిపుణుడు యండమూరి వీరేంద్రనాథ్‌కు తెలుగు నాటకరంగ దినోత్సవం 2022-23 సందర్భంగా జాగృతి-శ్రీకళానికేతన్ రంగస్థల పురస్కారం, సాధు శ్యాంప్రసాద్ కల్చరల్ గోల్డ్‌మెడల్‌ను బహూకరించనున్నట్లు శ్రీ కళానికేతన్ ప్రధాన పోషకుడు, జాగృతి సంస్థల ఛైర్మన్ డా. ఒ.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 19 బుధవారం రాత్రి 6.30గంటల నుండి నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో కేంద్రీ య విశ్వవిద్యాలయ విశ్రాంతాచార్యుడు ఆచార్య డి.ఎస్. ఎన్. మూర్తి సభాధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి విచ్చేసి విశిష్ట అతిథులు డా. బి.వి.పట్టాభిరామ్, ఉప్పలూరి సుబ్బరాయశర్మ, సివిఎల్. నరసింహారావు, ఆచార్య అప్పాజోస్సుల సత్యనారాయణ తదితరులతో కలిసి యండమూరి వీరేంద్రనాథ్‌ను ఘనంగా సత్కరించి జాగృతి-శ్రీకళానికేతన్ రంగస్థల పురస్కారం, సాధు శ్యాంప్రసాద్ కల్చరల్ గోల్డ్‌మెడల్‌ను బహూకరించనున్నట్లు, ఇదే సందర్భంగా సంస్థ వార్షిక సంచిక సాక్షిని ఆవిష్కరించనున్నట్లు శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా జరిగే సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా పరమాత్ముని శివరాం రచన దర్శకత్వంలో రూపొందిన సిరిమువ్వ కల్చరల్ అసోసియేషన్ సమర్పణలో సమాజంలో మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలు, బలవుతున్న ఆ నిర్భాగ్యుల జీవితం ఇతివృత్తంగా దా"రుణం" నాటిక ప్రదర్శన ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

బిజెపి ప్రభుత్వాన్ని నిలదీయాలి: మంత్రి తలసాని

ప్రసంగిస్తున్న రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, చిత్రంలో ఎమ్మెల్యే ముఠాగోపాల్, జిల్లా పార్టీ ఇంచార్జ్ డాక్టర్ శ్రావణ్‌కుమార్

చిక్కడపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: ఏడాదికి రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని విఎస్టీ యూనియన్ కార్యాలయంలో రామ్‌నగర్ డివిజన్ బిఆర్ఎస్ డివిజన్ కమిటీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం డివిజన్ అధ్యక్షుడు రావులపాటి మోజెస్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకపడ్డారు. బిజెపి నాయకులు ఇచ్చినమాటను నిలబెట్టుకోకుండా నిరుద్యోగులతో మిలీనియం మార్చ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. బిజెపి నేతలకు దమ్ముంటే ఢిల్లీలో మిలీనియం మార్చ్ చేయాలని సవాల్ విసిరారు. ఉద్యోగాలు ఇస్తామన్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గడచిన తొమ్మిది సంవత్సరాలలో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేసిందని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడినతర్వాత సిఎం కెసిఆర్ 1.35లక్షల ఉద్యోగాలు భర్తీచేయడం జరిగిందని, 90వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్‌లను జారీ చేశారన్నారు. గత ప్రభుత్వాలు భారతరాజ్యాంగం నిర్మాత బిఆర్.అంబేద్కర్ పేరును ఉపయోగించుకొన్నాయే తప్ప సరైన గౌరవం ఇవ్వలేదని ఆరోపించారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాట్లాడుతూ తినడానికి తిండి లేకుండా చేసిన ఘనత బిజెపిపార్టీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. దేశం మొత్తం ప్రస్తుతం తెలంగాణవైపు చూస్తున్నారని, ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి బిజెపి నేతలు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత ముఠాజైసింహా, మాజీ కార్పొరేటర్‌లు వి.శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, ముఠాపద్మానరేశ్, పూర్వ డివిజన్ అధ్యక్షుడు రేషం మల్లేష్, బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి మన్నె దామోదర్‌రెడ్డి, గోకా నవీన్, ముదిగొండ మురళీ, రమేశ్‌రెడ్డి, వెల్లంకి ఇంద్రసేనారెడ్డి, ఎం.వి.జనార్దన్, టెంపుల్ జనార్దన్, ఆర్.జయదేవ్, వి.కళ్యాణ్‌నాయక్, మహిళా అధ్యక్షురాలు నీలదేవి, సిరిగిరి శ్యామ్, సిరిగిరి కిరణ్, నేతా శ్రీనివాస్, గాంధీనగర్ నేతలు రాకేశ్, ఎర్రం శ్రీనివాస్‌గుప్త, తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి సంప్రదాయాలు ముందుతరాలకు అందించాలి

రవీంద్రభారతి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : ప్రపంచంలోని కళల్లోకెల్లా భారతీయ శాస్త్రీయ, సంప్రదాయ కళలు ఎంతగానో పేర్గాంచాయని, ఇక తెలుగుజాతి సంస్కృతి సంప్రదాయాలు మరింత మిన్న అని, వాటిని రాబోయే తరాలకు అందించాల్సిన గురుతర బాధ్యత మనందరిపైనా ఉందని స్లేట్ ద స్కూల్ డైరెక్టర్ వాసిరెడ్డి అమర్‌నాథ్ అన్నారు. నాట్యశాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని రవీంద్రభారతి ప్రధాన మందిరంలో శనివారం రాత్రి కూచిపూడి పారాయణం నృత్యప్రదర్శనను వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అమర్‌నాథ్ నృత్యకళాకారులను ఎంతగానో అభినందించి ఘనంగా సత్కరించారు.

నూతన పోలీస్‌స్టేషన్ భవనం పరిశీలన

బోయిన్‌పల్లి నూతన పోలీస్‌స్టేషన్‌ను సందర్శిస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్, ఏప్రిల్ 15 ప్రభా తవార్త: బోయిన్‌పల్లి చౌరస్తాలో అన్నిహంగులతో నూతనంగా నిర్మించిన బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌ను శనివారం బిఆర్ఎస్ కంటోన్మెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి, సందర్శించారు. ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని ఏర్పాట్లపై పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ రవికుమార్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ యాదవ్, ముప్పిడి మధుకర్, ఎస్ఐ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగుట్ట మల్లేశ్‌కు దళిత రత్న అవార్డు

అడ్డగుట్ట,ఏప్రిల్ 15 ప్రభాతవార్త: అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 14న అడ్డగుట్ట డివిజన్‌లోని వెంకట్ నగర్‌లో నివాసం ఉంటున్న ఎస్సీ రైట్స్ ప్రొటక్షన్ సొసైటీ అధ్యక్షుడు పి.మల్లేశ్‌కు రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డు ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డు ప్రకటించినందుకు సంతోషంగా ఉందన్నారు.

అన్ని మతాలకు సిఎం ప్రాధాన్యత : కాలేరు వెంకటేష్

ముస్లింలకు రంజాన్ కానుకలను పంపిణి చేస్తున్న కాలేరు

హైదరాబాద్, ఏప్రిల్ 15 ప్రభాత వార్త: పవిత్రమైన రంజాన్ పండువను పురస్కరించుకుని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శనివారం నల్లకుంటలోని మజీద్, గోల్నాక డివిజన్‌లోని ఖాద్రీబాగ్ మజీద్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ కానుకలను అందజశారు. ఈ సందర్భంగా వేంకటేష్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ సర్వ మాతాలను సమానంగా చూస్తున్నారని, గౌరవిస్తున్నారని ప్రజలంతా బాగుండాలని అన్ని పండుగలకు కానుకులను పంపిణి చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE, C.C.C AT HYDERABAD
I.A.No. 589 of 2023
IN
ASSR No. 2466 of 2023.
Between:
Mohammed Abdul Quddus ...Petitioner/Appellant
AND
K.Y. Balaiah & Others ...Respondents/Respondents
To,
1) K.Y. Balaiah S/o Late K. Sathaiah, aged about 66 years, Occ: Retd Employee, R/o H.No. 16-2-147/9, Anand Nagar, Opp. Ramu Hospital, Malakpet, Hyderabad.
2) K. Srinivas S/o Late K. Sathaiah, aged about 57 years, Occ: Retd Employee, R/o H.No. 25-94, Badwagpet, Sita Homes, Phase-3, Saroor Nagar, Ranga Reddy. ...Respondent No.1 & 2
The above named Petitioner/ Appellant filed the above appeal by challenging the Judgement & Decree passed by the Hon'ble VII Sr. Civil Judge, City Civil Court vide O.S.No.623/2021 along with condone Delay Petition Vide I.A.No.589/2023 as such the above named Respondents may appear before the Hon'ble Court on 20.04.2023 at 10.30 am either in person or through pleader, otherwise the matter will be decide according to law.
//By Order of Court//
Sd/- MIRZA SULEMAN BAIG
Advocate
Office: Shop No.11, Sagar Plaza Complex, Abids to Koti Main Road, Abids, Hyderabad-500001.
Cell: 9440732060

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATION AT: ERRAGADDA, HYDERABAD (SOUTH).
ABR/CF. No. 430 OF 2022
Between: -
M/s. Suman Chit Fund Pvt. Ltd. ...Disputant
AND
ANITHA. N & Others ...Opponents
1. Anitha. N, W/O Naryana Swamy.N, A/A 44 Years Sr. IT Recruiter, Ojas Innovative Technologies, Block C, Floor 9th MJR Magnifique, Nanakram guda X Road, Raidurga, Hyderabad. ...Opponent No.1
2. Prabhakar .K, S/O Madhava Rao.K A/A 50 Years Dy. Manager (Productivity), TFL Quinn India Pvt. Ltd., TFL Estate, Bachupally (Vill), Nr: Miyapur, Hyderabad. ...Opponent No.2
3. Parvathi .P, D/O Hanumanthaiah A/A 55 Years R/O. H.No:316A1, HMT Satavahana Nagar, K.P.H.B, Hyderabad ...Opponent No.3
4. Vishnu Vardhan .R, S/O Kevla. R A/A 50 Years Branch Manager, State Bank Of India, Gayathri Nagar Colony Branch, Jillelaguda, R.R.Dist. ...Opponent No.4
5. Narayana Swamy .N, S/O Venkata Swamy.N A/A 47 Years R/O. Plot No:14, Nr: Sai High School, Malla Reddy Nagar, Beeramguda, Hyderabad ...Opponent No.5
Please take notice that the above dispute is filed against you for Recovery of **Rs.191311.00** (Rupees One Lakh Ninety-One Thousand Three Hundred Eleven Rupees zero Paise Only) and the same is posted **25-04-2023** for your appearance before the office of the Deputy Registrar of Chits / Arbitrator, Erragadda, Hyderabad At 3:00 P.M if you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be heard and decided exparte
(BY ORDER OF THE DY. REGISTRAR OF CHITS/ARBITRATOR)
Foreman / Branch Manager
M/s. Suman Chit Fund (P) Ltd
Ameerpet Branch, Ameerpet, Hyderabad.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATION AT: ERRAGADDA, HYDERABAD (SOUTH).
ABR/CF. No. 429 OF 2022
Between: -
M/s. Suman Chit Fund Pvt. Ltd. ...Disputant
AND
RAJESH D & Others ...Opponents
1. Rajesh .D, S/O Mani .D, A/A 35 Years Police Constable No:2063, Octopus, Green Lands, Begumpet, Hyderabad. ...Opponent No.1
2. Khadar Basha .K, S/O Hussain.K A/A 37 Years Police Constable No:2196, Octopus, Santi Nilayam, Green Lands, Begumpet, Hyderabad ...Opponent No.2
3. Naga Koteshwara Rao .M, S/O Venkata Ratnam.M A/A 38 Years Police Constable No:2431, Octopus, Santi Nilayam, Green Lands, Begumpet, Hyderabad ...Opponent No.3
4. Devdas .M, S/O Yesobu.M A/A 56 Years Sr. Head Messenger, State Bank Of India, Boduppal Branch, Boduppal, Hyderabad ...Opponent No.4
Please take notice that the above dispute is filed against you for Recovery of **Rs.120229.00** (Rupees One Lakh Twenty Thousand Two Hundred Twenty-Nine Rupees zero Paise Only) and the same is posted **25-04-2023** for your appearance before the office of the Deputy Registrar of Chits / Arbitrator, Erragadda, Hyderabad At 3:00 P.M if you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be heard and decided exparte
(BY ORDER OF THE DY. REGISTRAR OF CHITS/ARBITRATOR)
Foreman / Branch Manager
M/s. Suman Chit Fund (P) Ltd
Ameerpet Branch, Ameerpet, Hyderabad

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATION AT: ERRAGADDA, HYDERABAD (SOUTH).
ABR/CF. No. 428 OF 2022
Between: -
M/s. Suman Chit Fund Pvt. Ltd. ...Disputant
AND
RAMA SUBBA RAO P & Others ...Opponents
1. Rama Subba Rao .P, S/O Rama Rao.P, A/A 54 Years School Assistant, Govt Girls High School, Lalithabagh Road, Gowlipura, Shalibanda, Hyderaba ...Opponent No.1
2. Satyanarayana .J, S/O Pochaiah.J A/A 46 Years School Assistant, Govt. Upper Primary School, Mekalamandi, Kavadiguda, Hyderabad. ...Opponent No.2
3. Shadrak .G, S/O Barnabas.G A/A 51 Years S.G.Teacher, Govt Boys Primary School, Mudfort, Sikhvillage, Sec-Bad ...Opponent No.3
4. Venu Gopal .S, S/O Rama Chandram.S A/A 48 Years Proprietor, M/S. Sadhana Academy No:1-8-702/3/402, Creative Plaza, Vidya Nagar, Hyderabad ...Opponent No.4
Please take notice that the above dispute is filed against you for Recovery of **Rs.72386.00** (Rupees Seventy-Two Thousand Three Hundred Eighty-Six Rupees zero Paise Only) and the same is posted **25-04-2023** for your appearance before the office of the Deputy Registrar of Chits / Arbitrator, Erragadda, Hyderabad At 3:00 P.M if you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be heard and decided exparte
(BY ORDER OF THE DY. REGISTRAR OF CHITS/ARBITRATOR)
Foreman / Branch Manager
M/s. Suman Chit Fund (P) Ltd
Ameerpet Branch, Ameerpet, Hyderabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RED HILLS, AT HYDERABAD
ABR.CF.No: 489 OF 2022
M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, HIMAYATH NAGAR BRANCH, represented by its Foreman/ Branch Manager. ...DISPUTANT
AND
Mr. S.Siva Sankar Reddy & 3 Others ...OPPONENTS
OPPONENT No.1:
Mr Sanam Reddy Siva Sankar Reddy S/o SanamReddy Venkata Subba Reddy, DOB 01/06/1972, Occ: Proprietor, M/S. S. S.Reddy & Co, (C.A.Tax Consultancy), H.No.8-2-269, Lumbini Jewel Mall Road No.2, Banjara Hills, Hyderabad-500034., R/o Flat No.202, H.NO.8-2-403/A, Sujatha Sterling Homes, Road No.4, Banjara Hills, Hyderabad-500034.
OPPONENT No.2:
Mrs Sangam Reddy Vijaya Sumithra W/o SanamReddy Siva Sankar Reddy, DOB: 30/07/1984, Occ: Proprietor, M/s. Sri Laxmi Enterprises, (Interiors Works Online Retail, Business), #8-2-269, Lumbini Jewel Mall, Road No.2, Banjara Hills, Hyderabad 500034, R/o Flat No.202, H.No.8-2-403/A, Sujatha Sterling Homes, Road No.4, Banjara Hills, Hyderabad-500034.
OPPONENT No.3:
Mr Nadimpalli Venkata Satya Siva Rama Krishna Ravinder Raju S/o Nadimpalli Sanyasi Raju DOB:27/10/1970, Occ: Partner, M/s. Terracon Infra. (Constructions Business), H.No.8-4-369/ 378, Flat No.511, Seetha Ramaiah Towers, New Sastry Nagar, Hyderabad-500018. R/o Flat No. 208, Prithvi Block, My Home Navadweepa, Madhapur, Hyderabad-500081.
OPPONENT No.4:
Mr Tamma Bhaskara Reddy S/O Tamma Nagendra Reddy, DOB: 01/07/1961, Occ: Real Estate Business, R/o Flat No.501, Hrishika Residency, Siddardha Nagar, Vengalrao Nagar, Hyderabad-500038.
Please take notice that the above Dispute is filed against you for recovery of **Rs.11,58,184** (Rupees Eleven Lakhs Fifty Eight Thousand One Hundered Eighty Four Only) same is posted to 27/04/2023 for your appearance before the Office of Deputy Registrar of Chits Arbitrator, Redhills, at Hyderabad at 11.00 A.M If you fail to attend the Office of Deputy Registrar of Chits / Arbitrator on that day the matter will be heard and decided exparte.
//BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR//
Sd/- FOREMAN BRANCH MANAGER FOR DISPUTANT COMPANY

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RED HILLS, AT HYDERABAD
ABR.CF.No: 573 OF 2022
M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, HIMAYATH NAGAR BRANCH, represented by its Foreman/Branch Manager. ...DISPUTANT
AND
Mr. M/s. Bhavani Associates & 7 Others ...OPPONENTS
**OPPONENT No.1: Mr. Bhavani

రాంసాగర్‌లో రథాన్ని లాగుతున్న భక్తులు

రాంసాగర్‌లో ఘనంగా శ్రీసీతారాముల రథోత్సవం

రాయపోల్,ఏప్రిల్ 15 ప్రభాతవార్త రాయపోల్ మండల పరిధిలోని రాంసాగర్ గ్రామంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. శనివారం ఉదయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారి రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారాముల విగ్రహాలను రథంపై ప్రతిష్టించి గ్రామంలోని ప్రధాన వీదుల వెంట తిప్పారు. ఈ రథోత్సవంలో గ్రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పొటి పడుతూ రథాన్ని లాగారు. గ్రామ యువకులు ఆటపాటలతో అలాగే మహిళలు కోలాటాలు ఆడుతూ అందరిని కనవిందు చేసారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రాయల్ ఓక్ స్టోర్ ప్రారంభోత్సవం

రామచంద్రాపురం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: భారత దేశం ఫర్నిచర్ బ్రాండన రాయల్ ఓక్ తన నూతన స్టోర్‌ను శనివారం ప్రారంభించింది. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం లో ఏర్పాటు చేసిన స్టోర్‌ను సినీ నటుడు నిఖిల్ సిద్ధార్థ, రాయల్టిక్ ఫర్నిచర్ చైర్మన్ విజయ్ సుబ్రమణియం, మేనేజిం గ్ డైరెక్టర్ మథన్ సుబ్రమణియంలతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో రాయల్టికన ఫర్నిచర్ డైరెక్టర్లు మహేశ్వరి విజయ్, హెడ్ రిటైల్ హెచ్ఎస్ సురేష్, స్టేట్ హెడ్ హైద్రా బాద్ ప్రద్యుమ్న, కరణం, సేల్స్ మర్చండైజింగ్ హెడ్ ప్రశాం త్ ఎస్. కొటియన్ పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

చిన్నశంకరంపేట,ఏప్రిల్ 15, ప్రభాతవార్త: చేపల వేటకు వెళ్లిన వ్యక్తి చేరువులో పడి మృతి చెందిన సంఘటన మండల పరిధి టీ.మాందాపూర్‌లో శనివారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మండల పరిధి మాందాపూర్ గ్రామానికి చెందిన నర్సింహులు(40) ఎప్పటిలాగే కుటుంబ సభ్యులతో కలిసి రాత్రి నిద్రించాడు. ఉదయం బార్య లేచి చూసేసరికి నర్సింలు కనిపించకపోవడంతో పోలం వద్దకు వెళ్లాడని అనుకుంది. గ్రామస్తులు పనుల నిమిత్తం చెరువు వైపునకు వెళ్లగా నర్సింలు మృతదేహం కనిపించడంతో వెంటనే కుటుంబసభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గ్రామస్తుల సహాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు. చెరువులో చేపలు పట్టడానికి వల వేసే క్రమంలో ప్రమాదవశాత్తు ఆ వలలో చిక్కుకొని నర్సింలు మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి కుమారుడు వంశీ, కూతురు అక్షయలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మాజీ సర్పంచ్ అంత్యక్రియలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

మాజీ సర్పంచ్ అంత్యక్రియల్లో పాల్గొన్న ఎంపి

దుబ్బాక, ఏప్రిల్ 15, ప్రభాతవాత్త: అక్బర్‌పేటభూంపల్లి మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ దుద్దెడ పెద్ద కుమ్మరి కుంటయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే రఘునంధన్ రావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సోలిపేట సతీష్ రెడ్డిలు వేరువేరుగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట చిట్టాపూర్ గ్రామ సర్పంచ్ పోతనక రాజయ్య, చౌదర్‌పల్లి గ్రామ సర్పంచ్ కుమ్మరెంకు కుమార్, పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాసం, ఎంపిటిసి బొల్లారం కనకయ్య, బిఆర్ఎస్ నాయకులు కొత్త కిషన్ రెడ్డి, రొట్టె రాజమల్లు పంతులు, పంజాల శ్రీనివాస్, ర్యాకం శ్రీరాములు, బిజెపి నాయకులు గంబీర్ పూర్ణ చెందర్ రావు, అంబాటి బాలేష్ గౌడ్, అరిగె కృష్ణ, పెద్దొల నవీన్, బానుప్రసాద్ రావు,ఇరుకోటి పర్షరాములు గౌడ్, గోపరి యాదగిరి, నాయకులు, ప్రజలు ఉన్నారు.

చిట్టాపూర్ గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా

దుబ్బాక, ఏప్రిల్ 15, ప్రభాతవాత్త: అక్బర్‌పేటభూంపల్లి మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామ సర్పంచ్ పోతనక రాజయ్య వ్యక్తిగత కారణాల వలన బిఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేస్తున్నట్లు శనివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత కారణాల వలన బిఆర్ఎస్ పార్టీలో కొనసాగడానికి ఇష్టం లేక పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామన్నారు.

108 వాహనంలో మహిళ ప్రసవం

బెజ్జంకి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : మండల పరిధిలోని బేగంపేట గ్రామానికి చెందిన అఖిల అనే మహిళ నెలలు నిండి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం అందించగా 108 సిబ్బంది అఖిలను కాన్పు నిమిత్తం కరీంనగర్ మాత శిశు అసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యంలోని వీరాపూర్ గ్రామ శివారులో 108 వాహనంలోనే మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లిబిడ్డ ఇరువురు క్షేమంగా ఉన్నట్లు 108 ఈఎంటి రాజేంద్రప్రసాద్, పైలెట్ పర్షయ్య తెలిపారు. సకాలంలో వచ్చి తల్లి బిడ్డ ప్రాణాలు కాపాడిన 108 సిబ్బందికి వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న పోలీసులు

సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : సిద్దిపేట పోలీసు కమిషనరేట్ పోలీసులు శనివారం అత్యవసర సమయంలో రక్త దానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. సిద్దిపేట ప్రభుత్వ అసుపత్రి, సిద్దిపేట ప్రైవేటు అసుప త్రుల్లో చికిత్స పొందుతున్న మహిళలు, పురుషులు పిల్లలకు అత్యవ సరంగా ఎ పాజిటివ్, ఎబి పాజిటివ్, ఓ పాజిటివ్ బ్లడ్ అవసరం ఉండగా చిన్నకో దూరు కానిస్టేబుల్ పరుశరాములు, ఏఆర్ కానిస్టేబుల్ భాను, ఏఆర్ కానిస్టేబుల్ మనోజ్‌లు వెంటనే స్పందించి సిద్దిపేట ఎస్ఎస్‌వి బ్లడ్ బ్యాంకు వెళ్లి రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణాదాతలుగా నిలిచిన కానిస్టే బుళ్లకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

గజ్వేల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది

-ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త): సిఎం కెసిఆర్‌తోనే గజ్వేల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిలు పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని పిహెచ్ఆర్ వెంచర్ బ్రోచర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణానికి రింగ్ రోడ్డు నిర్మాణం కావడంతో సామాన్య ప్రజలు సైతం ధనవంతులుగా మారారన్నారు. రింగ్ రోడ్డు చుట్టూ వెంచర్ల ఏర్పాటుతో గజ్వేల్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

ఏకెపి ఏపియంకు సమ్మె నోటీసు అందచేస్తున్న విఓఏల దృశ్యం

ఏపియంకు విఓఏల సమ్మె నోటీసు

ఝరాసంగం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: ఈ నెల 17వ తారీఖు నుంచి నిరవధిక సమ్మెకు పూనుకుంటున్నట్లు ఇందిరా క్రాంతి పథకం విఓఏలు ఏపియంకు శనివారం నోటీసు పత్రం అందచేశారు. ఈ సందర్భంగా విఓఏల సంఘం అధ్యక్షులు పద్మా రాణి, కారయ్రదర్శి నింగమ్మ, ప్రధాన కార్యదర్శి ఖాజామియాలు మాట్లాడుతూ ఐకెపి విఓఏలను పెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. 26వేల రూపాయల కనీస వేతనం అందించాలని డిమాండ్ చేశారు. 10 లక్షల సాధారన భీమా, ఆరోగ్య భీమా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. సెర్ఫ్ నుంచి ఐడి కార్లు ఇవ్వాలన్నారు. గ్రామ సంఘం గ్రౌండింగ్‌లో సంబంధం లేకుండా ప్రతి నెల వేతనాలు తమ ఖాతాల్లో క్రెడిట్ అయ్యేలా చూడాలన్నారు. విఓఏలతో ఆన్‌లైన్ పనులు చేయంచకూడదన్నారు. విఓఏలపై మహిళా సంఘాల ఒత్తిడి అధికమైనందున ఎస్‌హెచ్‌జిలకు విఎల్ఆర్ అభయహస్తం డబ్బులు చెల్లించాలని సూచించారు. ఎస్‌హెచ్‌జి, విఓ లైవ్ మీటింగ్స్‌లను రద్దు చేయాలన్నారు. ఆర్హులైన విఓ ఏలను సిసిలుగా పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు. కార్యక్రమంలో విఓఏలు సిరాజోద్దిన్, సిద్దప్ప, మొహ్మద్, సోఫియోద్దిన్, మరియమ్మ, వసంత, స్వరూప, నాగమణి, పుష్పలత, బి రాజు, బి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉజ్జీవ కూటముల జాతరకు జడ్పీటిసి విరాళం

క్రైస్తవ ఉజ్జీవ కూటముల జాతరకు విరాళం అందచేస్తున్న బోడ స్వప్న

న్యాల్‌కల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: మండలంలోని హద్నూర్ గ్రామంలో ఈస్టర్ గుట్ట వద్ద శుక్రవారం నుంచి నిర్వహిస్తున్న 23వ మెథడిస్ట్ క్రైస్తవ ఉజ్జీవ కూటముల జాతర ఉత్సవాలకు జడ్పీటిసి సభ్యురాలు బోడ స్వప్న భాస్కర్ తన వంతుగా 15వేల రూపాయలను విరాళంగా అందచేశారు. శనివారం ఈస్టర్ గుట్ట వద్దకు బిఆర్ఎస్ నాయకులతో చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేసి జాతర నిర్వాహకులకు తన వంతుగా 15వేల రూపాయలను అందచేశారు. ఈ సందర్భంగా జడ్పీ టిసి సభ్యురాలు స్వప్న భాస్కర్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా సాగే ఉజ్జీవ కూటముల జాతరకు తరలివచ్చే భక్తులకు తగు సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాతంశెట్టి రాజ్‌కుమార్, నాయకుల స్వామిదాస్, సర్కింట్ పాస్టర్, పాస్టర్లు, నాయకులు రాజారావు, స్వామిదాస్, నర్సింలు, శామ్యూల్, లేమెన్, యూత్ సభ్యులు సునీల్, సలోమాన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బీరంరగూడలో బసవన్న కాంస్య విగ్రహావిష్కరణ

-జిల్లా వీరశైవ లింగాయత్ అధ్యక్షులు ప్రసాది మధు శేఖర్

మాట్లాడుతున్న జిల్లా వీరశైవ లింగాయత్ అధ్యక్షులు ప్రసాది మధు శేఖర్

సదాశివపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: ఈ నెల 16వ తారీఖున పటాన్‌చెరువు నియోజకవర్గంలోని బీరంగూడ కమాన్ వద్ద విశ్వగురువు శ్రీ మహాత్మా బసవేశ్వరుడి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని కార్యక్రమానికి వీరశైవులు, బసవేశ్వరుడి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని జిల్లా వీరశైవ లింగాయత్ అధ్యక్షులు ప్రసాది మధు శేఖర్, ప్రధాన కార్యదర్శి అనిమిశెటిప్ప జయప్రకాశ్‌లు సూచించారు. శనివారం పట్టణంలో స్థానిక విలేఖరులతో మధు శేఖర్ మాట్లాడుతూ ఉదయం 10.30 గంటలకు బీరంగూడ కమీన్ వద్ద ప్రముఖుల సమక్షంలో అశ్వరూడ విశ్వగురువు అందరి వాడు మహాత్మా బసవేశ్వరుడి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఆయా మండలాల్లోని గ్రామాల్లోని వీరశైవ లింగాయత్‌లు తమ కుటుంబ సభ్యులతో కార్యక్రమానికి చేరుకుని ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయాలని వినతి చేశారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజ్ బాధ్యులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే స్వచ్ఛ సర్వేక్షన్

-ప్రజలతో ఎమ్మెల్యే ముఖాముఖి

శ్రీనివాస్ కాలనీలో ప్రజలతో ముఖాముఖిలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: జీహెచ్ఎంసీ పరిధిలోని ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షన్, ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి, రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీల్లో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఆయా శాఖల అధికారులతో ప్రతి నిత్యం ఉదయంయ రెండు కాలనీల్లో పర్యటిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని అక్కడికి అక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమస్యల పరిష్కారానికి నిధులు అవసరమైతే అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తారన్నారు. 14 రోజుల పాటు నిర్వహించే కార్యక్రమంలో ప్రతి అధికారి అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. వారం రోజులకు ఒక మారు స్వయంగా తానే సమీక్ష నిర్వహిస్తామన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కొరత లేదన్నారు. కార్యక్రమంలో కార్పోరేటర్లు సింధు ఆదర్శ్‌రెడ్డి, పుష్ప నగేష్, మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య యాదవ్, జిహెచ్‌హెంసి డిప్యూటీ కమీషనరన బాలయ్య, ఆయా శాఖల అధికారులు, కాలనీ సంక్షేమ సంగాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ ఆహ్వానపత్రిక ఆవిష్కరణ

మర్కుక్, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త): మండలకేంద్రం మర్కుక్‌లో శ్రీ సంకట విమోచన హనుమాన్ విగ్రహ పునః ప్రతిష్ఠ మహోత్సవ ఆహ్వాన పత్రికను శనివారం ఆలయ ఆవరణలో దేవాలయం ట్రస్టు గౌరవ అధ్యక్షుడు అప్పాల మాధవశర్మ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డిల చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే నెల 10వ తేదీ నుండి 15 వరకు పునః ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భాస్కర్, ఎంపిటిసి చైతన్యశంకర్‌రెడ్డి, ఆలయ ట్రస్టు చైర్మన్ సాయిని మహేష్, నాయకులు బబ్బూరి సతీష్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అజయ్‌రెడ్డి, సాయిరెడ్డి, రాజు, కార్తిక్‌శర్మ, సుధాకర్‌రెడ్డి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

అశోక్‌నగర్‌లో చలి వేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

చలి వేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

రామచంద్రాపురం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: వేసవి కాలంలో బాటసారులకు చలి వేంద్రాలతో తమ దాహర్తి తీర్చుకునే అవకాశం ఉంటుందని పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ చౌరస్తాలో రామచంద్రాపురం మండల బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం మూలంగా ఎండలు దంచి కొడుతున్నాయని, బాటసారులకు దాహం వేస్తే తమ గొంతులను తడార్చుకునేందుకు ఇబ్బందు పడేవారని, చలి వేంద్రాలతో చల్లని నీటితో తమ గొంతులను తడార్చుకునే అవకాశం ఉంటుందన్నారు. చలి వేంద్రం ఏర్పాటు చేసిన బ్రహ్మణ సంఘం బాధ్యులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు పనుల కోసం ఇంటి బయటకు వెళ్లే సమయాల్లో తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఎండలకు మాడకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నగేష్ కురుమ, ఆదర్శ్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య యాదవ్, బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలి

కరపత్రికను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ మహెందర్‌గౌడ్

చిన్నశంకరంపేట,ఏప్రిల్ 15, ప్రభాతవార్త: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా సమన్వయ కర్త దేవయ్య డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ మహెందర్‌గౌడ్ టీఎస్‌సీపీఎస్‌ఈయూ కరపత్రికను తహసీల్దార్ మహెందర్‌గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం దేవయ్య మాట్లాడుతూ నేడు జిల్లా కేంద్రంలో నిర్వహించే పెన్షన్ కాన్స్టిట్యూషనల్ మార్చ్ ర్యాలీలో ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లాఉపాధ్యక్షుడు సత్యనారాయణ, రాజ్‌కుమార్, రియాజ్, శ్రీకాంత్,చంద్రయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మోతే లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలల్లో ఎమ్మెల్యే

స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

మిరుదొడ్డి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని మోతేలో జరుగుతున్న శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి పంచమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో మెదక్ ఎంపి ప్రభాకర్‌రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావులు పాల్గొన్నారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎంపి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు ఎమ్మెల్యే రఘునందన్‌గరవు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అకాంక్షించారు. కార్యక్రమంలో బిజెపి, టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు గజ్జల సాయిలు, వల్లాల సత్యనారాయణ, కాలేరు శ్రీనివాస్, సుకురి లింగం, రొట్టె రాజమౌళి, బోరం రాజేశ్వర్, బీంరావు, ఎలుముల స్వామి, దేవరాజు, రఘుపతిరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మోతె గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి పంచమ వార్షికోత్సవం

దుబ్బాక, ఏప్రిల్ 15, ప్రభాతవాత్త: అక్బర్‌పేటభూంపల్లి మండల పరిధిలోని మోతె గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి పంచమ వార్షికోత్సవం శనివారం నిర్వహించడం జరిగింది. స్వామి వారి వార్షికోత్సవంలో భాగంగా మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘునంధన్ రావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్‌లు వేరువేరుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్, ఆలయ పంతులు రమేష్ పంతులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందు ఏర్పాటుకు చెక్కును అందచేస్తున్న తహసీల్దార్

ఇఫ్తార్ విందుకు రూ.1లక్ష అందచేత

ఝరాసంగం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: తమండల కేంద్రమైన ఝరాసంగంలో ఇఫ్తార్ విందు ఏర్పాటుకు ప్రభుత్వం మంజూరు చేసిన 1 లక్ష రూపాయల చెక్కును తహసీల్దార్ శ్రీనివాస్ ముస్లిం నాయ కులకు శనివారం అందచేశారు. ముస్లిం మైనార్టీలు పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండగను పురస్కరించుకుని మహ్మదీయులు ప్రతినిత్యం నిష్ఠనియమాలతో రోజాలుఉంటూ ఉంటారు. సాయంత్రం రోజాను విరామం కల్గిచేందుకు ఇఫ్తార్ విందులో ఆహారాన్ని తీసుకుంటూ ఉంటారు. ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసుకునేందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మండలానికి 1 లక్ష రూపాయలు మంజూరు చేయగా తహసీల్దార్ శ్రీనివాస్ నాయబ్ తహసీల్దార్ రాజిరెడ్డి, ఆర్ఐ రామారావులతో కలిసి ముస్లిం నాయకులు ఎజాజ్ బాబాకు ముస్లిం సోదరుల సమక్షంలో అందచేశారు.

గొల్లకురుమల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న ఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: గొల్లకుర్మల సంక్షేమానికి మన ముఖ్యమంత్రి కేసీర్ ఎంతో కృషి చేస్తున్నారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం నారాయణఖేడ్ మండలం జూకల్ శివారులోగల డబుల్‌బేడ్‌ల వద్ద గల కన్వెన్షన్ హాల్‌లో రెండవ విడత కింద మంజూరైన్న్ల గొర్రెల పంపిణీ సందర్భంగా గొల్లకుర్మలకు గొర్రెలపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడుతూ గొల్ల కుర్మలకు నారాయణఖేడ్ నియోజకవర్గంలో రెండవ విడత కింద 1284 గొర్రెల యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. గత కాంగ్రెస్ హయాంలో గొల్లకుర్మల గురించి కాంగ్రెస్ నాయకులు ఆలోచించలేదని అన్నారు. తెరాస ప్రభుత్వం వచ్చిన తర్వాత వారికి నిధులు కేటాయించిన ఘనత మన ముఖ్యమంత్రిదే అన్నారు. గొల్లకుర్మల పిల్లలు చదువుకునేందుకు ప్రభుత్వం వారికి గురుకుల పాఠశాలల్లో అవకాశం కల్పించిం దన్నారు. ఆయా మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కురుమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ప్రభాకర్, ఉపాధ్యక్షులు మల్‌గోండ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం:

నారాయణఖేడ్ నియోజవకర్గంలోని గొల్లకుర్మలు శనివారం నారాయణఖేడ్‌లో సీఎం కేసీఆర్, ఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డిల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

దళితరత్న అవార్డులు అందుకున్న ప్రముఖులు

ములుగు, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త): దళిత బహుజనులకు చేస్తున్న సేవలను గుర్తించి ములుగు మండలం శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కొమ్ము నవీన్‌కుమార్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ దళితరత్న అవార్డును బహూకరించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కొమ్ము నవీన్ మాట్లాడుతూ తాను చేసిన సేవలను గుర్తించి అవార్డు అందజేసినందుకు సిఎం కెసిఆర్, మంత్రులు హరీష్‌రావు, కెటిఆర్, కొప్పుల ఈశ్వర్, అంబేద్కర్ ఉత్సవాల వర్కింగ్ కమిటీ చైర్మన్‌లు మేడి పాపయ్య, జంగా శ్రీనివాస్, మాల వైస్ చైర్మన్ రాజలింగం, ఎస్సీ కమిషనర్ చైర్మన్ రాహుల్‌బొజ్జ, ఐఏఎస్ యోగితారాణి, ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్, ఉత్సవ కమిటీ వర్కింగ్ చైర్మన్‌లకు తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

దళితరత్న అవార్డు పొందిన మన్నె శేఖర్

గజ్వేల్, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త): డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవీంద్ర భారతిలో జరిపిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో గజ్వేల్ మండలం సింగాటం గ్రామానికి చెందిన మన్నె శేఖర్‌కు దళితరత్న అవార్డు ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి, జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ కొప్పుల ఈశ్వర్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య, జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్‌లు మేడి పాపన్న, జంగ శ్రీనివాస్ చేతులమీదుగా అవార్డు తీసుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. మన్నె శేఖర్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి కృషి చేస్తానని, దళితులను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా చైతన్యపరిచినందుకు దళిత రత్న అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు.

అస్తవ్యస్తంగా సిసి రోడ్ల నిర్మాణం

**-రోడ్